చీరల బేరం

ఆనాడు ప్రభావతిగారింటికి పేరంటానికి వచ్చిన ఆడ వడుచుల దృష్టి ప్రభావతి కట్టుకున్న చీర మీదనే కేంద్రీకరించబడింది. దానికి కారణమా చీర సొగసుదనమే. నూలు పోగులు, సిల్కు పోగులు కలిసి నేయబడిన ఆచీర తళా తళా మెరుస్తూ ప్రభావతికి క్రొత్త అందాన్నిచ్చింది. అక్కడికొచ్చిన వారిలో ఎక్కువ మంది ఆ చీర వేపు ఆశతో చూసేరు అందరి దృష్టులు తన చీరమీదనే ఉండటం చూసిన ప్రభావతికి యింక కాలు భూమి మీద నిలుస్తుందని ఎలా అనుకోడం!

ప్రభావతిని "ఈ చీర ఎక్కడ కొన్నావమ్మా? చాలా బాగుంది" అని పరామర్శ చేసిన వాళ్లలో ఎక్కువ మంది నలభయ్యో పడిలో కూడా వున్నారు. కాని పాపం వారికింకా చీరల మోజు తీరలేదు కాబోలు! వీళ్లందరికీ సమాధానం ఇవ్వటానికి ప్రభావతి ఏమాత్రం విసుగు చూపించ లేదు

ఓపికగా చీరలమ్మే వాడిని పిలిచిన దగ్గర నుంచీ, బేరం కుదిరే దాకా జరిగిన సంభాషణ 'తు' 'చ' లతో సహా గ్రామఫోను ప్లేటు వినిపించినట్లు వినిపించింది.

ఆమె చెప్పిన సారాంశం.

ఆ చీరలమ్మే వాడి దగ్గర తను పిలిచే టప్పటికి అదొక్కటే చీరుందట. ఇరవై రూపాయలు చెప్పాడుట మొట్ట మొదట. ఆఖరు బేరం పద్నాలుగు రూపాయలకిచ్చేడుట.

ప్రభావతి యింటికొచ్చిన అమ్మలక్కలందరూ, తమ మనస్సులలో ప్రభావతి కట్టుకొన్న చీరినే తలుచుకొంటూ, ఆ చీర తాము కట్టుకుంటే ఎలా ఉంటుందో మనసులోనే ఊహించుకొంటూ యిళ్లకు చేరేరు.

శారద ఆనాటి రాత్రి తన భర్తతో—

"ఏమండీ, నేనొకటి అడుగుతాను, లేదనకుండా తెచ్చియిస్తారా" అంటూ ముసిముసి నగవులతో భర్త నడిగింది.

"అదేమిటో చెప్పకుండానే" అన్నాడు భర్త.

"ఆమాత్రం ఊహించుకో లేరుటండీ మరీనూ"

"నేనేం జ్యోతిష్కుణ్ణనుకొన్నావా నీ మనసులో కోర్కెలు తెలుసుకోటానికి?"

"అదిగాదండీ, మీరు నాకు చీరకొని పెట్టి ఎన్నాళ్ళయిందీ?"

"ఓ! చీరా! సరేలే, దానికేం, భాగ్యం, ఫస్టుతారీకు రాంగానే షాపుకు పోయి మంచి నేతచీరె పట్టుకొస్తాలే"

"అట్లా గాదండీ నేను చెప్పిన చీరే తేవాలి"

"బాగుంది నువ్వు చెప్పిన చీరంటే, బజార్లో దొరకద్దూ?"

"ఎందుకు దొరకదు! కొత్త నాలుగు కొట్లు చూస్తే, దొరుకుతుంది గాని. మీ కోసం ఎదురుగా పెట్టి అమ్ముతారా ఏమండీ?"

"శ్రీరాగి"

"అబ్బా నాకదంతా ఎందుకుగానీ, ఆ డబ్బు నీచేతికే ఇస్తా, నువ్వే బజారుకెళ్ళి తెచ్చుకొంటావో యింటిదగ్గరే కొనుక్కుంటావో, నీయిష్టం"

* * *

తరువాత పదిరోజులకు—

"చీరలమ్మా, చీరలు, సిల్కు చీరలున్నాయి, నూలుచీర లున్నాయి, మంచి మంచి నేతచీర లున్నాయి, చీరలమ్మా, చీరలు!" అంటూ బజార్లోనుంచి చీరలవాడి కేక శారద చెవిలో దూరింది.

"ఒరేయి బాబూ, ఆ చీరలవాణ్ని కేకయ్యరా, త్వరగాపోయి" అని తన కొడుకును పురమాయించింది.

చీరలతను, ఒక మోపెడు చీరల మూటతో యింట్లోకి ప్రవేశించాడు

మూటవిప్పి రకరకాల చీరలు చూపించాడు.

"చూడండమ్మా, చూడండి. ఇవి బెనారసు సిల్కు చీరలు, ఇవి నూలుచీరలు. ఇవి నూలు, సిల్కు కలినేతచీరలు. మీ కేరంగులో కావలస్తే ఆరంగులో ఉన్నాయి" మీకు నచ్చినవి తీయండి.

శారద ప్రతిచీర తీసి పరామర్శగా, చీర రంగు, నేత, బోర్డరు రంగు, చూసింది.

"ఏమబ్బీ, ఈ చీరలంత 'నైసు' గా లేవే?"

"ఈ చీరలు ఇంత నైసుగా వుంటే, లేవంటా రేమమ్మా"

"ఏమో? అంతబాగా లేవు"

చీరలు చాలా అందంగా వున్నాయి. చాలా సున్నితంగా కనపడుతున్నాయి. కాని శారద, స్త్రీ సహజ లక్షణమైన, రిమార్కును ప్యాసు చెయ్యకుండా ఉండలేక పోయింది.

శారద చెల్లెలు నీరజకూడా వుంది.

"ఏమే నీరజా, 'బ్లూ' రంగు చీర బావుందిటే"

"బ్లూ బాగానే వుందిగాని, బోర్డరు రెడ్ కలరు వేశాడు బావుంల్లే."

"ఈ గులాబీరంగు బోర్డరు చూడు ఎంత బావుందో? కాని ఏంలాభం? చీరకు పచ్చరంగు వేశాడు. చీర అందం అంతాదాంతో ధ్వంసం అయింది"

పాపం చాలా చీరలు చూసింది శారద కాని చీరరంగు నచ్చితే బోర్డరు నచ్చేది కాదు. బోర్డరు నచ్చితే, చీర రంగు నచ్చేది కాదు. ఎట్లా దానికీ, దీనికీ, జత కుదరటం?

ఆడవాళ్లకు నచ్చని రంగుల్లో, చీరలు ఎందుకు తయారు చేస్తారో శారదకు ఓ పట్టాన అర్థం కాలే

"సరే గానీ, అసలు చీరలు ఎంత ధరలో వున్నయ్యో, చెప్పవేం?"

"ధర కేంటమ్మా? కానీ తక్కువ తీసుకుంటాం గాని మీ దగ్గర ఎక్కువ తీసు

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. నిరాశచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును రు. 2-8-0
మదన మంజరి ఫార్మసీ
184, చైనా బజారురోడ్డు, మద్రాసు
బెజవాడ—శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కు రోడు, రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో మెయిన్ రోడ్డు, వెల్లూరు : ఆర్యన్ ఫార్మసీ

కొంటామా? మీకు నచ్చిన చీర తియ్యండి"

ఇన్ని మంచి చీరలలో, శారదకు ఒక్క చీర, ఏరటం తలకు మించిన పని అయింది. అదిగాదని ఇది, ఇదిగాదని అది, నాలుగయిదు సార్లు, తన సెలక్షను మార్చింది.

"సరే, దీని ధర ఎంతో చెప్పు"

"బేరం లేకుండా చెప్తానమ్మా."

"నిన్ను బేరం ఎవడు చెప్పమన్నాడు, అసలు రేటు చెప్పు"

"ఆ చీర పద్దెనిమిది రూపాయలు"

"అమ్మో, పద్దెనిమిది రూపాయలే" అంది శారద.

"ఇతను చీరలకు ఉన్న ధరకన్నా, రెట్టింపు చెప్తున్నట్టున్నాడు." అంది నీరజ

"నేనేం ఎక్కువ చెప్పటం లేదమ్మా, ఈ చీరలే నెల క్రితం ముప్ఫయి రూపాయలకు కూడా అమ్మేయి ధరలు తగ్గినయి గనుక 18 రూపాయిలే చెప్పాను మీ దగ్గర ఎక్కువ తీసుకుంటే మాకు మాత్రం అది ఉండొద్దుటండీ"

"మరీ విచిత్రంగా చెప్తున్నావేమయ్యా? మొన్ననేగదూ, మా ప్రక్కింటావిడ పద్నాలుగు రూపాయలకు ఇటువంటి చీర కొంది"

"ఆ రకం చీరలు మా దగ్గర లేవండి"

"చీర ఎన్ని గజాలంటావు?"

"ఏడు గజాలుంటుంది కావలిస్తే, కొలిచి చూసుకోండి."

శారద చీరెను మడత విప్పదీసి కొలిచి చూసింది తన మూరతో. సరిగా ఏడు గజాలుంది.

"సరేగాని ఈ చీర ఎన్నాళ్ళుంటుందంటావు?"

"అది నేనెలా చెప్పగలనమ్మగారూ? అది మీ వాడకాన్ని బట్టి ఉంటుంది. అరడజను చీరెలతో, ఆ చీరను వాడితే, రెండు సంవత్సరాలు కచ్చితంగా ఉంటుంది. మీకే తెలుస్తుంది, కట్టి చూడండి."

"ఇది రోజూ కట్టుకోడానికి పనికొచ్చేటట్టు లేదే?"

"అదేమమ్మా అలా అంటారు. ఎంత మంది ఈ చీరలు రోజూ ఉతికి కట్టుకోటం లేదూ? ఆ ప్రక్క బజార్లో ఎంత మందికిచ్చాను ఈ చీరలు? వాళ్లను కనుక్కోండి"

"సరేలే, వాళ్లింటికి పోయి మే మిప్పుడెక్కడ కనుక్కోం?"

"మిమ్మల్ని కనుక్కోమని గాదండీ, మీకు నమ్మకం లేదంటే చెప్తున్నాను."

"సరేలే ప్రొద్దుపోయింది, అవతలవంట గావాలి. తేల్చు, ఎంత కిస్తావో చెప్పు"

"ఇంకా ఏం చెప్పమంటారమ్మగారూ? అన్నీ తెలిసిన మీరే బేరమడిగితే నేనేం చెప్పను."

"కాదు, కాదు ఇంకో ధర చెప్పు!"

"పోనీ మీరే చెప్పండి, ఇంకో ధర. కష్టమయితే మానుకొంటాను, యిష్టమయితే ఇస్తా నా ధరకి."

"సరే, పన్నెండు రూపాయలకిచ్చెయ్."

"ఏమమ్మా, ఆరురూపాయ తగ్గోస్తున్నావే? ఎవరిస్తారమ్మా యిలాంటి చీర పన్నెండు రూపాయలకు?"

చీరతలనూ బేరం యింకా కుదిరేటట్లు లేదని చీరలన్నీ సర్దుకుంటున్నాడు మూట కట్టుకోటానికి. శారద సెలెక్టుచేసిన చీరకూడా తీసుకొని మూటలో పెట్టబోయినాడు.

"ఆఁ అది తీస్తావేం? బేరం తేల్చు. నువ్వేం అమ్ముకోటానికి రాలే?"

"మాకూ ఏవో రెండు డబ్బులు మిగలాలనేగదా మేము ఈమూట నెత్తిని పెట్టుకొని వీధులెంబడి తిరగటం? మాకు మోసిన కూలిగూడా గిట్టకుండా అడుగుతారేమమ్మా?"

"నీకు గిట్టకేంలే, బాగానే గిట్టుతుంది"

"ఆఖరిబేరం, పదమూడు రూపాయలకిచ్చెయ్యి" అంది శారద చెల్లెలు నీరజ.

"అబ్బో, అయిదు రూపాయలు విరగ్గోకారూ నేనేం తినాలమ్మా?"

"ఇంక బేరంలేదు ఆ ధరకిస్తే యియ్యి లేకపోతే వెళ్లు"

"మీదే బోణీ బేరమమ్మా, పద్నాలుగు రూపాయలు చేసుకోండి"

"ఇంకో దమ్మిడీ ఎక్కువయితే మా కవసరం లేదు, తీసుకెళ్లు" అని అంది శారద.

చీరల బేరగాడు మూటవిప్పి శారద సెలెక్టు చేసిన చీరతీసి యిచ్చాడు.

"యీ చీరరంగు వెలవదుగదా ?"

"వెలవదు, వెలవదు, నేం చెప్తున్నాగదమ్మా."

"ఏమో ? వెలుస్తుందేమో"

"ఆరునెలలు ఆ చీర కట్టిన తర్వాత వెలిస్తే, నాకు వాపసు యిచ్చెయ్యండి నేను తీసుకుపోతాను"

"నువ్వు మాకు మళ్లీ కనపడక పోయి నావా ?"

"రామ, రామ, మా జీవితమంతా చీరల బేరమయితే ఈ ఒక్క నాటితో సరా ?"

ఇన్ని రాద్ధాంత సిద్ధాంతాలయిన మీదట శారద పదమూడు రూపాయలు చీరలబ్బికి యిచ్చి, ఆచీర తీసుకొని పంపించేసింది.

"ఏమండీ, ఈ చీర చూసేరా, ఏం చక్కావుందో ? మీ కెలాగుంది ?" అంది ఆనాటి సాయంకాలం ఆఫీసునుంచి తిరిగి వచ్చిన భర్తతో

"చూడడానికి బాగానేవుంది. ఎంత పెట్టి కొన్నావే"

"మీరు కనుక్కోండి"

"పదహారు, పదిహేడు రూపాయలుండొచ్చు"

"మీరయితే, ఆధరకే తెచ్చేవారు లెండి బజారులో"

"అవునులే, మీ ఆడవాళ్లలాగా, మాకు బేరం చెయ్యటం చేతకావద్దూ ?"

"అవునండీ, వాళ్లు చెప్పిన ధరకు తీసుకుంటే మనకు నష్టంగాదుటండీ"

"వాళ్లమీద నువ్వు నమ్మకముంచితే, మనకు అడగకుండానే సరసమైన ధర చెప్తాడు. బేరం చేసేవాళ్ళని తెలుసుకుంటే ఓ అయిదు రూపాయలు ముందుగానే పెంచుతాడు ఎందుకయినా మంచిదని. నువ్వు బేరం మొదలు పెడుతావు. ఒక్కొక్క రూపాయే అతి కష్టం మీదే తగ్గించుకొంటూ వస్తాడు. మరీ కష్టం మీద రెండు మూడు రూపాయలు తగ్గించి మీకు గాబట్టి ఈ ధర కిస్తున్నాను. అంటాడు. నువ్వు దాంతో పొంగిపోయి, ఆ తగ్గించిన ధరకు తీసుకుంటావు. అది అసలు ధరకు రెండు మూడు రూపాయలు ఎక్కువగానే వుంటుంది. బేరం చేసి కొన్నామనే తృప్తి మీ ఆడవాళ్లకూ ఉంటుంది బేరం చేసినందుకు అధికలాభం వాళ్లకూ ఉంటుంది"

"అయితే మీరనేది వాడు మమ్మల్ని బోల్తా కొట్టాడంటారు"

"ఆఁ అక్షరాలా బేరం చెయ్యటమనేది మూడు వంతులు నష్టంగానే పరిణమిస్తుంది. అవతల వాళ్లు మన ముఖ కళవళికలనుబట్టే తెలుసుకుంటారు. మనం బేరం చేసేది చెయ్యండి"

* * *

ఇంకో పొరిగావిడ శారద కొన్న చీరనే, పన్నెండున్నర రూపాయలకే కొనుక్కుంది. బేరంలో ఆమెది మరీ ఘట్టి చేయన్న మాట.

* * *

శారద తమ్ముడు సుబ్బారావు సంక్రాంతి పండుగకు శారదను పుట్టింటికి తీసుకెళ్లాడు. పండుగకి చీర పెట్టారు పుట్టింటివాళ్లు, అది యించుమించు శారద కొనుక్కొన్న చీరలాంటిదే. కనుక్కొన్న మీదట, ఆ చీరను బజారులో తమ్ముడు సుబ్బారావు పది రూపాయలకే తెచ్చాడు అని తేలింది

అంత చౌకగా చీర ఎలా దొరికిందని విస్తుపోయి తమ్ముడితో, "ఏం తమ్ముడూ, పది రూపాయలకే ఎట్లా ఇచ్చాడురా ఆ చీర ?" అని అంది శారద.

"ఎట్లా ఇయ్యడమేమిటి. దాని ధర అంతే గాబోలు అంతకే ఇచ్చాడు. మన సంగతి నీకు తెలుసుగా, బేరం చెయ్యమని"

"అయితే అట్లాంటి చీరనే నేను పదమూడు రూపాయలకు కొన్నానురా ?"

"ఇంకేం, మూడు రూపాయల టోపీ వేశాడన్న మాట" అన్నాడు తమ్ముడు సుబ్బారావు.

పాపం శారదకి ఆరోజున సరిగా అన్నం సయించక పోవటమేగాక నిద్రగూడా పట్టలేదు ★

దినదినమునకు ఇంక స్వచ్ఛమైనటువంటియు, ఇంక మృదువైనటువంటియునైన చర్మము